సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 51 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 07.06.2025 |
|---|---|---|---|---|



## ప్రజాపాలనలో పాఠశాలలు మెరుగు

- జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

3 లో



## బతుకమ్మకుంట పనులపై ఫోకస్..

- పనులు స్పీడప్ చేయాలన్న అడిషనల్ కలెక్టర్ పింకేష్

2 లో

# భూభారతితో రైతుల భూ సమస్యలు దూరం

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా
- జిల్లా కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు
- పరిశీలించిన కలెక్టర్



**జనగామ, మన చౌరాస్తా :** భూభారతి (ఆర్వోఆర్) చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కార మార్గాలు చూపుతాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించేందుకు కలెక్టర్ నర్మెట మండలం వెల్దండ, బచ్చన్నపేట మండలం కోన్నె గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. దరఖాస్తులు పూర్తి చేసేటప్పుడు తమ సమస్యలను వివరించి చెప్పినప్పుడే పరిష్కారం లభిస్తుందన్నారు. దరఖాస్తు రాసేటప్పుడు తగిన ఆధార పత్రాలను అధికారులకు చూపించాలని రైతులకు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు కూడా రెవెన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సదస్సుకు వచ్చే ప్రతి ఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా విధుల్లో ఉండాలని, అవసరమైతే సాయంత్రం 6 గంటల వరకు ఉండి రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ సదస్సులో ఆర్డిఓ గోపి రామ్, నర్మెట, బచ్చన్నపేట తహసీల్దార్లు రామానుజాచారి, ఫణి కిషోర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వృత్తి విద్య... విజ్ఞానం... ఉద్యోగం...

అధ్యాపకులే యాజమాన్యంగా కార్పోరేట్ స్థాయిలో దిగ్విజయంగా నడిపిస్తున్న...

SSV వొకేషనల్ జూనియర్ కళాశాల

శ్రీ సాయివాణి CO-EDUCATION Courses : MPHW (F), MLT, A&T

సూర్యాపేట రోడ్, HDFC లేదా Union Bank ప్రక్క గల్లీలో, 2వ వీధి కుడివైపున, జనగామ.

Cell : 9032534520, 7989084571, 9550512002, 8919314036

ఆరంభం నుండి అదే సంచలనం - ప్రతి యేటా అదే ప్రభంజనం - అది S.S.V. కే సాధ్యం...

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం S.S.V.కే సాధ్యం.

"ప్రతిభావంతులైన విద్యార్థులను విజేతలుగా నిలపడం అందరికీ సాధ్యం.... కాని ప్రతి విద్యార్థిని విజేతగా నిలపడం S.S.V. కే సాధ్యం"

# బతుకమ్మ కుంట పనుల్లో వేగం పెంచాలి

- **అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని అన్నారు. చేపడుతున్న పనులను ఎప్పటికప్పుడు నివేదిక రూపంలో తెలియచేయాలన్నారు. ఆయన వెంట వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య

**జనగామ, మన చౌరాస్తా :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా లభిస్తుందని జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చాలని, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపి డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ




అధికారి గురిజాల శంకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఫిఫ్త్ వార్డు ఇంచార్జ్ వనాలేశ్వర్, టీచర్లు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫాంతో స్థిర ఆదాయం

- **కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ (బచ్చన్నపేట), మన చౌరాస్తా :** ఆయిల్ ఫాం సాగుతో స్థిర ఆదాయం పొందవచ్చని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టర్ బచ్చన్నపేట మండల కేంద్రంలోని పి.ఇందిర సాగు చేస్తున్న మూడు ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, రైతులు నష్టపోవడం జరగదని, అందుచేత రైతులు ఆయిల్ ఫాం సాగుపై దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 2 వేల మంది రైతులు సుమారు 7 వేల ఎకరాలలో సాగు చేస్తున్నారని, ఈ ఆర్థిక సంవత్సరంలో 2025-26కు గాను 3,500 ఎకరాల లక్ష్యంగా పెట్టుకుని 45 మంది రైతుల 1,716 ఎకరాలను గుర్తించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫాం సాగు రైతులతో మాట్లాడారు. కోతుల బెడద ఉండదని, వడగండ్ల వానలు వచ్చిన ఆయిల్ ఫాంకు నష్టం ఉండదని తెలిపారు. కలెక్టర్ వెంట ఆయిల్ ఫాం ఉద్యాన అధికారి రవికాంత్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి శశి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**జనగామ, మన చౌరాస్తా :** మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత అన్నారు. శుక్రవారం సెర్ఫ్ సంస్థ భారత ప్రభుత్వం పారిశ్రామిక మంత్రిత్వ శాఖ తెలంగాణ పారిశ్రామిక శాఖ లు సంయుక్తంగా ఆలిప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు వివిధ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ మహిళలు పొందిన రుణాలను వ్యాపారవేత్తలుగా రాణించేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కార్యక్రమాలపై శిక్షణ పొందాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను ఇచ్చేందుకు ఆలీప్ స్వచ్ఛంద సంస్థ సిద్ధంగా ఉన్నదని, టైలరింగ్, పేపర్ ప్లేట్స్, ఆహార ఉత్పత్తులు తయారీ వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వనుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల అధికారి శివరామకృష్ణ, డీపీఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం జ్యోతి, మండల సీసీలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.


# వెంకీర్యాలలో రెవెన్యూ సదస్సు

**జనగామ రూరల్, మన చౌరాస్తా :** జనగామ మండలం వెంకీర్యాలలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కాగితాలు ఉండి భూమి పట్టా లేకపోవడం, రెవెన్యూ రికార్డులో పేరు భూమి వివరాలు మార్పులు చేర్పులు, వారసత్వంగా వచ్చిన భూముల సమస్యలు, అసైన్డ్ భూమిలపై పట్టా ఇవ్వాలని గ్రామస్తులు దరఖాస్తులు చేసుకున్నారు. స్వీకరించిన ప్రతి ఒక్క దరఖాస్తును ఆన్‌లైన్‌లో పొందుపరిచి పరిశీలించి పరిష్కారం చేసేలా కృషి చేస్తామని అధికారులు తెలిపారు. డూప్యూటీ తహసీల్దార్ శేఖర్ రెడ్డి, ఎస్సై రాజేష్, ఆర్ఐ ఎం. వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, రికార్డ్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.





# రేషన్ పంపిణీలో మార్పులు చేయండి

**చేర్యాల, మన చౌరస్తా :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పంపిణీ విషయంలో ఆరు సార్లు వేలి ముద్ర కు బదులు ఒకే సారి వేలి ముద్రతో బియ్యం పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామంలో శుక్రవారం గ్రామ సీపీఎం శాఖ సమావేశం దాసరి కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా, ఒకేసారి మూడు నెలల రేషన్ ఇవ్వడం, ఆరు సార్లు వేలి ముద్రలు పెట్టడం వల్ల రేషన్ లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ఠ పరిచి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని రేషన్ లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా రేషన్ పంపిణీ చేయాలని కోరారు. బియ్యం కోసం ఇల్లు, పనులను వదులుకొని రాత్రి 9 గంటల వరకు రేషన్ షాపులు వద్ద పడిగాపులు పడవలసి వస్తుందన్నారు. రేషన్ షాపుల వద్ద తాగడానికి మంచి నీళ్ళు, టెంట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, శాఖ కార్యదర్శి దండ్ల రమేశ్, మాజీ శాఖ కార్యదర్శులు గందాల బాలు, దాసరి కనకయ్య, పార్టీ సభ్యులు బండకింది సంపత్, బొడ్డు నగేష్, బొడ్డు ప్రకాష్, గొలుసుల సురేష్, కొమురయ్య, గందాల కృష్ణ, పరమేష్ పాల్గొన్నారు.



# మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక వైద్య శిబిరం




**జనగామ, మన చౌరాస్తా:** వైద్య, ఆరోగ్య శాఖ, మున్సిపల్, మెప్మా సంయుక్తంగా జనగామ మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వర్లు నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులు, స్వయం సహాయక గ్రూపు సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ సిబ్బంది ద్వారా రక్త, మలమూత్ర నమూనాలను సేకరించి పరీక్షల అనంతరం వైద్యం అందిస్తామన్నారు. మున్సిపల్ కార్మికులు, సిబ్బంది తరచూ దుమ్ము, దుళీ ఇతర కాలుష్యానికి బారిన పడుతుంటారని, వారి ఆరోగ్యం కోసం ఈ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. స్పెషలిస్ట్ వైద్యులు గైనకాలజిస్ట్, డెర్మటాలజిస్ట్, పల్మనలజిస్ట్ , జనరల్ ఫిజీషియన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షభాష్.. శోభరాణి..!

రాష్ట్రంలో మహిళలకు ఫ్రీ బస్సులు ప్రవేశపెట్టిన తర్వాత చోట్ల ప్రజలు, కండక్టర్లు గొడవలు పడడం చూశాం.. కానీ కొందరు కండక్టర్ అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తూ.. ఎంతో ఓపికతో ప్రయాణికులకు సేవందిస్తున్నారు. అలాంటి కోవకు చెందిన వారే ఎం.శోభారాణి. హనుమకొండ డిపోలో కండాక్టర్‌గా పనిచేస్తున్న శోభారాణి శుక్రవారం హనుకొండ - ఉప్పల్ సర్వీస్‌లో విధులు నిర్వర్తించారు. ఉప్పల్ నుంచి హనుకొండకు వస్తున్న క్రమంలో శని, ఆదివారలు సెలవు రోజులు కావడంతో విపరీతమైన రద్దీ ఉంది. అయినా ఆమె ఎంతో ఓపికతో ప్రయాణికులకు సేవలందిచడమే కాదు.. తనకు కెటాయించిన సీటు సైతం ప్రయాణికులకే ఇచ్చిన ఇంజన్ వద్దే నిలబడి ఉండడం విశేషం. ఆమె సేవలపై బస్సులోని వారంతా హర్షం వ్యక్తం చేశారు.

*- మన చౌరాస్తా, జనగామ*



## విద్యార్థులు చదువుతో పోటీపడాలి



**బచ్చనపేట, మన చౌరాస్తా :** విద్యార్థులు చదువుతో పోటీ పడాలని, దేశంలో అన్నింటికంటే మించిన ఆయుధం చదువే అని అలీంపూర్ గ్రామానికి చెందిన ఎన్నారై వంగల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బడిబాట గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. అందులోనే నాణ్యమైన విద్యతో పాటు ఆహారం ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలను కూడా కార్పొరేట్ స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం తీర్చిదిద్ది విద్యార్థులకు అనేక వసతులను కల్పిస్తుందన్నారు. తనవంతుగా పాఠశాలకు ఫిల్టర్ వాటర్ సౌకర్యం, అంగన్‌వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు అందచేస్తానని తెలిపారు. అనంతరం గ్రామా అభివృద్ధికి సహరిస్తున్న శ్రీకాంత్‌రెడ్డిని పంచాయతీ సిబ్బంది శాలువాతో సన్మానించారు.






# ప్రజాపాలనలో పాఠశాలలు మెరుగు

**జనగామ, మన చౌరాస్తా :**

- **జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్**

కాంగ్రెస్ ప్రజాపాలనలో పాఠశాలలు మరింత మెరుగుపడ్డాయని జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా జనగామ మండలం శామీర్ పేటలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శామీర్‌పేట ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రజా ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఉన్న పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉన్నత స్థాయిలో చదివి తమ గ్రామం పేరు జిల్లాలో ముందు ఉండే విధంగా చేయాలన్నారు. గ్రామంలో చదివిన 10వ తరగతి విద్యార్థులు 100 శాతం పాస్ అయినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాల్నే సుధాకర్, కడకంచి వీరమల్లు, కంసాని భాస్కర్ రెడ్డి, సాధం మధు, తాండ్ర ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, రాజు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్స్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హన్మంతాపూర్‌లో బడిబాట

**నర్మెట, మన చౌరాస్తా :** బడిబాట కార్యక్రమంలో భాగంగా హన్మంతాపూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల సమావేశం గ్రామ కార్యదర్శి యాకూబ్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశాన్ని ఉద్దేశించి



పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కమల, దూడల రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని 6 నుంచి 14 సంవత్సరాల వయసు గల బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పిచాలని కోరారు. 5 ఏళ్లు నిండిన విద్యార్థుల వివరాలు అంగన్‌వాడీ టీచర్ల సహాయంతో తీసుకుని వారందరినీ గ్రామ సభలోనే పాఠశాలలో నేరుగా ప్రవేశం కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరాం, శ్రీనివాస్, ఆగయ్య, విద్యావతి, మమత, సంధ్య, జయ, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల పరిశీలన

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని మాదారం గ్రామం, అలాగే జనగామ మండలంలోని ఎల్లంల గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన భూ భారతి (ఆర్ఓఆర్ చట్టం) రెండో రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రశీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్లు మోసిన్, హుస్సేన్, సంబంధిత అధికారులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామస్తులు సహకరించాలని ప్రభుత్వ ఉపాద్యాయురాలు లావణ్య కోరారు. శుక్రవారం బడిబాట కార్యక్రమం లో భాగంగా బచ్చన్నపేట మండలం గంగపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో గ్రామస్తులతో బడి ఈడు పిల్లలని బడిలో చేర్పించేందుకుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు గ్రామస్తుల సహాకారం ఉండాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మధ్యాన్నం భోజనం, పాఠ్య పుస్తకాలు, ఎకరూప దుస్తులను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలోఅంగన్‌వాడీ టీచర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.








## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్స్‌కు విద్యార్థుల ఎంపిక



**పాలకుర్తి, మన చౌరాస్తా :** 2024- 2025 విద్యా సంవత్సరానికి 8వ తరగతి విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) కు ఎంపికైనట్లు పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి తెలిపారు. బానోత్ సంధ్య, లావుడియా బేబీ, గుగులోతు జగన్‌కు ప్రతి సంవత్సరం రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు ఈ స్కాలర్షిప్ అందుతుందని పాఠశాల ఎన్ఎంఎంఎస్ పరీక్షల ఇంచార్జి ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అలాగే పాలకుర్తి మండలం జెడ్పీహెచ్ఎస్ ఈరవెన్ను పాఠశాలకు చెందిన గాదరి చరణ్, దామెర గీతిక, కాసోజు ప్రశాంతి, కూస సాత్విక కూడా ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్స్‌కు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం నరేందర్ తెలిపారు.




# రామాయణ్ కోసం కష్టపడుతున్న రణ్‌బీర్

యానిమల్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ 'రామాయణ్' కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. దంగల్ దర్శకుడు నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం రణబీర్ ఇప్పటికే చాలా కష్టపడుతున్నట్లు- తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో రణ్‌బీర్ రాముడి పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. దీనికోసం రణ్‌బీర్ క్లీన్ షేవ్‌తో దర్శనమిచ్చాడు. సంజయ్ లీలా భన్సాలీ 'లవ్ అండ్ వార్' సినిమా కోసం మీసాలతో కనిపించిన రణ్‌బీర్ తాజాగా రామాయణ్ కోసం క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో సౌత్ స్టార్ యష్ రావణుడుగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నట్లు- సమాచారం. ప్రస్తుతం ముంబైలోని ఫిలింసిటీలో 'రామాయణ్' కీలక సన్నివేశాల షూటింగ్ జరుగుతున్నట్లు- తెలుస్తుంది. ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు- చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో సన్నీ డియోల్ హనుమాన్‌గా, లారా దత్తా -కై-కేయిగా, అరుణ్ గోవిల్ దశరథుడిగా కనిపించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. అలాగే, కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనున్నట్లు- సమాచారం.





## ప్రియదర్శితో మిత్రమండలి

టాలీవుడ్ నటుడు ప్రియదర్శి మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. మిత్రమండలి అంటూ ఈ సినిమాను తెరకెక్కించబోతుండగా.. బన్నీ వాసు ఈ సినిమాను సమర్పిస్తున్నారు. సప్త అశ్వ మీడియా వర్క్స్ మరియు వైరా ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రియదర్శి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ నిహారిక క కథానాయికగా నటించబోతుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. కామెడీ ఎంటర్-టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్ర దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించబోతున్నాడు. ఈ సినిమా బ్యాండ్ ట్రూప్ నేపథ్యంలో రాబోతున్నట్లు తెలుస్తుంది.



## వైవాహిక బంధంలోకి
# నటుడు అఖిల్

- 8న అన్నపూర్ణలో వివాహ విందు

తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పేశారు నటుడు అఖిల్ అక్కినేని. శుక్రవారం తెల్లవారుజామున ఆయన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో ఆయన వివాహం వేడుకగా జరిగింది. హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు, చిరంజీవి కుటుంబం, రాజమౌళి తనయుడు కార్తికేయ, దర్శకుడు ప్రశాంత్ నీల్, నటుడు శర్వానంద్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జూన్ 8న రిసెప్షన్ జరగనుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనున్న ఈ వివాహ విందుకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. దిల్లీకి చెందిన జైనబ్ థియేటర్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా. ఇండియాలోనే కాదు దుబాయ్, లండన్‌లోనూ ఆర్టిస్ట్‌గా ఆమె రాణించారు. రెండేళ్ల క్రితం అఖిల్‌తో మొదలైన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఒక్కటయ్యారు. జైనబ్ తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా స్నేహబంధం ఉంది. అంతకుముందు అఖిల్ ఎంగేజ్మెంట్ జరిగినా పెళ్లి దగ్గర ఆగిపోయింది.

